



ఆర్వోప్లాంట్ ప్రారంభిస్తున్న కొసరాజు; కొబ్బరికాయలు కొట్టే ఉపకరణాన్ని ప్రారంభిస్తున్న సుబ్బారావు

# కొండాలమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

**గుడ్లవల్లేరు, ఏప్రిల్ 5 :** కొండాలమ్మతల్లి దేవాలయానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు పాలకవర్గం, కార్యానిర్వహణాధికారుల కృషి అభినందనీయమని టీడీపీ మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి అన్నారు. గురువారం వేమవరం కొండాలమ్మతల్లి ఆలయంలో రూ.4.40లక్షల వ్యయంతో పలు ఉపకరణల ప్రారంభోత్సవాల సందర్భంగా బాపయ్యచౌదరి మాట్లాడారు. రూ.76వేల వ్యయంతో ఆర్వోమినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. రూ.1.50లక్షలతో ఏర్పాటుచేసిన ఈ-టికెట్ కౌంటర్‌ను జడ్పీవైస్ చైర్మన్ సాయిన పుష్పావతి, హెచ్‌డీ సీసీ కెమెరాలను ఎంపీపీ కొసరాజు విజయభారతి, భక్తులు జాగర్లమూడి వెంకటేశ్వరరావు, బబిత దంపతుల సౌజన్యం రూ.60వేలతో కొబ్బరికాయలు కొట్టే ఉపకరణాన్ని జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘ డైరెక్టర్ విబికెబి సుబ్బారావు ప్రారంభించారు. ఆలయ చైర్మన్ బెల్లం కొండ ఏడుకొండలు, ఈవో జి.లీలాకుమార్, డైరెక్టర్లు ఎస్.పరందామయ్య, కె.సత్యప్రసాద్, ఎం.శ్రీను, సీహెచ్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.



ఈ-టికెట్ కౌంటర్ ప్రారంభిస్తున్న పుష్పావతి

# ఘనంగా జెండా ఉత్సవాలు

**గుడ్లవల్లేరు, ఏప్రిల్ 15:** కౌతవరం గ్రామంలో ముస్లింలు జెండా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలతో ముస్లిం ఊరేగింపు నిర్వహించి మసీదు వద్ద జెండాలను ఏర్పాటు చేసి ప్రత్యేక నమాజ్‌లు చేశారు. కార్యక్రమంలో ముస్లింలు భాషా, భక్షు, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జెండా ఉత్సవాలు

**గుడ్లవల్లేరు, ఏప్రిల్ 15:** కౌతవరం గ్రామంలో ముస్లింలు జెండా ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాలతో ముస్లిం ఊరేగింపు నిర్వహించి మసీదు వద్ద జెండాలను ఏర్పాటు చేసి ప్రత్యేక నమాజ్‌లు చేశారు. కార్యక్రమంలో ముస్లింలు భాషా, భక్షు, అలీమ్, తదితరులు పాల్గొన్నారు.